క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ నియామకం

పెనుగొండ: ఆచంట వేమవరం వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడుగా యడ్ల రామకృష్ణను నియమించినట్లు మండల కన్వీనరు జక్కంశెట్టి చంటి తెలిపారు. మంగళవారం ఆచంట వేమవరంలో నిర్వహించిన సమావేశంలో ఎను కొన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ప్రారంభమైందన్నారు. నూతన కమిటీలు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కొండేటి సురేష్, కొడమంచిలి రాజు, గుడాల చిరంజీవి, సొసైటీ మాజీ అధ్యక్షుడు వేగుళ్ల సత్యనారాయణ, విశ్వనాథుల సత్యనారాయణ, వీరా బ్రహ్మం, సదమళ్ల తాతాబ్బాయి, ఆరుమెల్లి రామచంద్రరావు, సుంకర సీతారామ్, కోట వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దూరవిద్యపై అవగాహన


విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న ఎంఈఓ శ్రీవాణి

యలమంచిలి: చదువుపై ఆసక్తి ఉన్న వయోజనులు పది, ఇంటర్ చదువుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఎంఈఓ శ్రీవాణి చెప్పారు. మండలంలోని దొడ్డిపట్ల, యలమంచిలి హైస్కూల్‌లో పదో తరగతిలో చేరవచ్చునని ఆమె తెలిపారు. ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించడానికి మంగళవారం స్థానిక తాళ్లూరి నారాయణస్వామి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులతో కలిసి ఆమె గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నతనంలో చదువుకునే అవకాశం లేక చదువుకు దూరమైనవారంతా ఆసక్తి ఉంటే ఓపెన్ స్కూల్‌లో చేరి చదువుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో స్థానిక హైస్కూల్ వ్యాయామోపాధ్యాయుడు బి.రవి, సీఆర్‌ఎంటి ప్రకాష్, ఎస్.కిరోష తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన అవసరం


సీహెచ్‌ఓలకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశంచౌక్): క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్యాధికారి డా.జి.గీతాబాయి తెలిపారు. భీమవరం ఏరియా ఆసుపత్రిలో ఎన్‌సీడీ 4.0సర్వేలో నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సీహెచ్‌ఓలకు మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.లక్ష్మణ్ జీతానంద్ మాట్లాడుతూ ఈ సర్వేలో క్యాన్సర్‌నీ ముందుగానే గుర్తించి సరైన వైద్యం అందించవచ్చు అని పేర్కొన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ పై అవగాహన కల్పిస్తూ దానికి సంబంధించిన శిక్షణ నాలుగు పీహెచ్‌సీలకు అందజేయడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. కే. ఎం.ఆర్ కిషోర్, పివో యూ నోడల్ ఆఫీసర్ డా .శ్రీ లలక్ష్మి, జిల్లా టిబీ ఆఫీసర్ డా.రవి, డా. మౌనిక, డా. భారతి ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

రైతులంతా ఈ-పంట నమోదు చేసుకోవాలి

భీమవరం అర్బన్: సాగులో ఎరువులు ఎంత తక్కువగా వినియోగిస్తే రైతులకు, రాష్ట్రానికి అంతగా ప్రయోజనం చేకూరుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. భీమవరం మండలంలోని యనమదుర్రు గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హాజరై మాట్లాడారు. ఈ పంట నమోదు, అధిక ఎరువులు వినియోగం, అనర్థాలు, పీఎమ్ ప్రణామ్ తదితర కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించారు. తొలుత ఈ పంట నమోదు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యవసాయశాఖాధికారి జెడ్ వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కేఏఎస్ఎస్ శ్రీనివాసరావు, ఏవోలు వైవీఎస్ ప్రసాద్, జెడ్ బాల నాగేశ్వరమ్మ, సర్పంచ్ బి. రామమూర్తి, ఎంపీడీవో ఎమ్ మురళీ గంగాధరరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా ఉండాలి

వీరవాసరం: మండలంలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా ఉండాలని డీపీఓ ఎన.రామనాథరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం మడుగు పోలవరం గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. అనంతరం రాయకుదురు గ్రామపంచాయతీ సందర్శించి స్వమిత్వ సర్వేలో జరుగుతున్న వెక్టరైజేషన్ పనులు పరిశీలించి నిరుపయోగంగా ఉన్న మంచినీటి చెరువు పరిశీలించి సర్పంచ్ ఎంపీటీసీలు గ్రామ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం చింతలకోటి గరువు గ్రామపంచాయతీ సందర్శించి మంచినీటి చెరువు డంపింగ్ యార్డ్ పరిశీలించారు.

అన్నదాతకు వైఎస్సార్ సీపీ అండ

- ఎరువుల కొరతపై కదం తొక్కిన శ్రేణులు
- ముదునూరి ఆధ్వర్యంలో అన్నదాత పోరు విజయవంతం


పోలీసులతో వాగ్వివాదానికి దిగుతున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం: యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్న అన్నదాతకు వైఎస్సార్ సీపీ అండగా నిలిచింది. 30యాక్ట్ అమల్లో ఉందని అడుగడుగునా పోలీసు ఆంక్షలు.. తీరా పోలీసుల ఆటంకా లను దాటుకుని సబ్‌కలెక్టర్ కార్యాలయానికి వినతిపత్రం ఇద్దామని వెళ్తే అక్కడ రాజకీయ ఒత్తిళ్లతో ఉదయం 11 గంటలు దాటినా సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో గానీ, చివరకు కార్యాలయ పరిపాలనా అధికారికూడా అందుబాటులో లేకుండా కనీసం వారి వారి చాంబర్‌లు కూడా తెరవని పరిస్థితి. నిరసన ప్రదర్శనలో మైక్‌సెట్‌లు వినియోగించ కూడదని పోలీసుల వార్నింగ్. సబ్‌కలెక్టర్ గేట్ మూసేసి పార్టీ నాయకులు, కార్యకర్తలను లోపలికి అనుమతించని పోలీసుల ఓవరాక్షన్... ఇదీ మంగళవారం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో రైతుల కష్టా లు పట్టించుకోమని కోరుతూ చేపట్టిన అన్నదాత పోరు కార్యక్రమానికి నరసాపురంలో కూటమి ప్రభుత్వం అడుగడుగునా సృష్టించిన ఆటంకాలు. అయితే రైతుల సంక్షేమం కోసం వైఎస్సార్‌సీపీ చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని ఇవేమీ అడ్డుకోలేకపోయాయి. కార్యక్రమం పూర్తి విజయవంతమైంది. రైతు ల సంక్షేమాన్ని పట్టించుకోవాలని, రైతులకు ఇబబందులు తొలగించాలని పట్టణంలో భారీ నిరసన ప్రదర్శనతో వైఎస్సార్ సీపీనేతలు కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నిరసన ర్యాలీ పొడువునా ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ నినాదాలు చేశారు.

భారీ ప్రదర్శన

ముందుగా స్థానిక పార్టీ కార్యాలయం నుంచి భారీ నిరసన ప్రదర్శనచేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, నరసాపురం నియోజకరవ్గ కన్వీనర్ ముదునూరి ప్రసాదరాజు ఆధ్వర్యంలో సాగిన ఈ ప్రదర్శనలో ఆచంట, పాలకొల్లు నియోజకరవర్గ కన్వీనర్లు చెరుకువాడ శ్రీరంగనాథరాజు, గుడాల గోపీ నాయకత్వంలో ఆయా నియోజకవర్గాల నేతలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొగల్తూరు రోడ్డు మీదుగా ర్యాలీ సాగింది. ర్యాలీ ప్రారంభానికి ముందు పార్టీ కార్యాలయం వద్దకు పోలీసులు చేరుకుని ర్యాలీకి అనుమతిలేదని, మైక్‌సెట్‌లు పెట్టొద్దని ముదునూరికి చెప్పడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

సబ్‌కలెక్టర్ కార్యాలయం లోనికి రాకుండా

పెద్దసంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు ప్రదర్శనగా రావడంతో చేసిది లేక పోలీసులు కార్యక్రమాన్ని ఎలాగైనా భగ్నం చేయాలని ప్రయత్నించారు. సబ్‌కలెక్టర్ కార్యాలయం గేట్ మూసేసి అందరూ లోపలికి వెళ్లకూడదని దౌర్జన్యం చేశారు. గేట్ బయట వేలాదిమందిని నిర్బందించారు. తీరా ఆటంకాలను దాటుకుని లోపలికి వెళ్లేసరికి కార్యాలయంలో అధికారులు ఎవరూ అందుబాటులో లేరు. దీంతో ముదునూరి కార్యాలయం వద్ద ఆందోళన కొనసాగించారు. ఓ అరగంట తరువాత ఆర్డీఓ దాసి రాజు వచ్చి వినితిపత్రం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నరసాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెండ్ర వీరన్న, చింతపల్లి గురుప్రసాద్, పార్టీ కేంద్రపాలకమండలి సభ్యుడు పీడీ రాజు, జెడ్పీటీసీలు బొక్కా రాధాకృష్ణ, తిరుమాని బాపూజీ, పాలకొల్లు నేతలు పాలకొల్లు జెడ్పీటీసీ నడపన గోవిందరాజు, చెల్లెం ఆనందప్రకాష్, పార్టీ అంగన్‌వాడీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మద్దా చంద్రకళ, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి కర్రా జయసరిత, స్టాలిన్, కోరాడ శ్రీను, ఆచంట నియోజకవవర్గ నేతలు పెనుమంత్ర జెడ్పీటీసీ కర్రి గౌరీ సుభాష్, పలివెల శ్రీనివాస్, పోతుమూడి రామచంద్రరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువూరి కుమార దత్తాత్రేయవర్మ, మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ షేక్ బులిమస్తాన్, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎండీ షాన్‌వాజ్‌ఖాన్, మత్స్యకార నేత అంద్రాజు చల్లారావు, జిల్లా సోషల్‌మీడియా కన్వీనర్ బందన పూర్ణచంద్రరావు, మత్స్యకార విభాగం రాష్ట్ర నేత తిరుమాని నాగరాజు, ఎంపీపీ మైలాబత్తుల సోనీ, కౌన్సిలర్లు వైకేఎస్, సిర్రా కాంతమ్మ, వంగా శ్రీకాంత్‌కన్నా, సఖినేటిపల్లి సురేష్, యర్రా శ్రీను, చిట్టూరి కృష్ణ, మల్లాడి బుజ్జి, జిల్లెళ్ల దిలీప్, కావలి నాని, కస్తూరి శ్రీనివాస్, పార్టీ పట్టణ, మండల, మొగల్తూరు మండల అధ్యక్షులు కామన బుజ్జి, ఉంగరాల రమేష్, రేవు నారాయణరాజు, నాయకులు తెన్నేటి గిరి, రేవు రాంబాబు, ఇందుకూరి గవ్వరాజు, పతివాడ మార్కండేయులు, పోలిశెట్టి గోపీనాథ్, బొక్కా నాగకుమార్, వల్లభాని శేఖర్, బర్రి శంకరం, ఏఎంసీ మాజీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, బీసీ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి దొంగ మురళి, నక్కా లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ చల్లా సత్యనారాయణ, చదలవాడ మెర్లిన్, నడపన చిన్ని మోకా రాజు, పెదశింగు శంకరం, బళ్ల తాతాజీ, తాడి సుబ్బన్న, కాకిలేటి ఆనంద్, కేసీఆర్ పాల్గొన్నారు.

2న లేని ఆంక్షలు ఇప్పుడెందుకు?

ఈ నెల 2వతేదీన కూటమి నాయకులు అనేక ప్రదర్శనలు, ర్యాలీలు చేశారని పార్టీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. కొన్ని రోజులుగా జిల్లాలో అనేక ప్రాంతాల్లో కూటమి నాయకులు బైక్ ర్యాలీలు చేస్తున్నారు. అప్పుడు మౌనంగా ఉన్న పోలీసులు ఇప్పుడు మేము రైతుల కష్టాలకు అండగా శాంతియుతంగా ర్యాలీచేసి, ఆర్డీఓకు వినతిపత్రం ఇస్తామంటే 30 యాక్ట్ ఉంది, ప్రదర్శనలు చేయవద్దని ఆంక్షలు పెట్టడం ఏమిటని ముదునూరి ఆగ్రహం వ్యక్తం చేశారు. వినతిపత్రం ఇద్దామంటే ఉదయం 11 గంటలకు కూడా ఆర్డీవో కార్యాలయంలో అధికారులు అందుబాటులో లేకపోవడం ఏంటి? ప్రశ్నించారు. ప్రభుత్వం ఎన్ని అవరోధాలుయ సృష్టించినా, అక్రమ కేసులు పెట్టినా, బలవంతంగా తమ గొంతునొక్కాలని చూసినా భయపడేది లేదన్నారు. ప్రజల కోసం వైఎస్సార్ సీపీ అండగా నిలబడుతుందన్నారు.


పట్టణంలో వైఎస్సార్‌సీపీ శ్రేణుల ప్రదర్శన



పోలీసులు నిలుపుదల చేయడంతో సబ్‌కలెక్టర్ కార్యాలయం బయట ఉన్న పార్టీ కార్యకర్తలు, రైతులు

కార్మికులకు ఈఎస్ఐ సేవలు అందించాలి


రైస్‌మిల్లు కార్మిక నాయకులతో సంఘ నాయకులు

పాలకొల్లు సెంట్రల్: ప్రభుత్వం రైస్ మిల్లు కార్మికులకు, ఇతర కార్మికులకు ఈఎస్ఐ సేవలు అందించాలని రైస్‌మిల్లు కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వాసుదేవరావు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో ఓ రైస్ మిల్లు కార్మికులతో మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ కార్మికుల నుంచి ప్రతినెలా వందలాది రూపాయలు కట్టించుకుంటున్న ప్రభుత్వం సేవలు మాత్రం మరిచిపోయిందన్నారు. గత రెండేళ్ల వరకూ డాక్టర్ సుబ్బారావుతో వైద్య సేవలందించారని వయస్సు రీత్యా రిటైర్ అయ్యారని అన్నారు. ఇంతవరకూ మరో వైద్యుడిని నియమించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కార్మికుడికి ఏ అనారోగ్యం వచ్చినా 30 కి.మీ దూరంలో ఉన్న ఆసుపత్రిలో వైద్యం చేయించుకోమనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పాలకొల్లులో ఫ్యాక్టరీ కార్మికులకు సేవలు అందించేందుకు డిస్పెన్సరీ ప్రారంభం చేయాలన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘం కార్యదర్శి జవ్వాది శ్రీనివాసరావు, టి వెంకటేష్, వి రత్తయ్య, ఎం .శ్రీనివాస్, టి.సూర్యారావు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

నేడు మహిళా సాధికారత సదస్సు

నరసాపురం: బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తెలగ కల్యాణ మండపంలో మధ్యాహ్నం 3గంటలకు మహిళా సాధికారత సదస్సు నిర్వహిస్తోన్నట్టు నరసాపురం మహిళా మోర్చా అధ్యక్షురాలు గన్నాబత్తుల సత్యవతి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

'అన్నదాత పోరు'కు పోలీసు ఆంక్షలు


తనను అడ్డుకున్న పోలీసులతో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ గుడాల గోపి


పార్టీ కార్యాలయం నుంచి బయటకు రాకుండానే ఆపడానికి ఎదురు వెళుతున్న పోలీసులు

పాలకొల్లు సెంట్రల్: రైతులకు మంచి చేయాలనే భావం మనసులో లేనిది చేతల్లో ఎలా వస్తుంది? స్వతహాగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మనసులో వ్యవసాయం అంటే దండగ అనే భావం ఏనాడో పుట్టిందని అలాంటి వ్యక్తి రైతులకు మేలు చేయమంటే ఎలా చేస్తారని నియోజకవర్గ ఇంచార్జ్ గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) అన్నారు. మంగళవారం అన్నదాత పోరు కార్యక్రమానికి పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయం నుంచి నరసాపురం తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ గుడాల గోపి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రస్తుతం రైతులకు ఎంతో ఉపయోగకరమైన యూరియాను అందించలేకపోవడం సిగ్గుచేటని అన్నారు. కూటమి ప్రభుత్వ నేతలు ఇంకా మూడు సంవత్సరాలు సమయం ఉందని విర్రవీగుతున్నారన్నారు. ఇప్పటికే రైతులు వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి, కూటమి ప్రభుత్వానికి తేడా తెలుసుకున్నారని గుర్తు చేశారు. త్వరలోనే రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి చరమగీతం పాడాలనే ఆగ్రహంతో అవకాశం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కోరాడ శ్రీనివాసరావు, బండి రమేష్, ఉచ్చుల స్టాలిన్, కర్రా జయసరిత, మద్దా చంద్రకళ, పెదపాటి పెద్దిరాజు, జోగాడ ఉమామహేశ్వరరావు, గేదెల నరసింహరావు, పాలపర్తి కృపానాథ్, దాసరి సత్యనారాయణ, కెల్లా పెద్దిరాజు, మట్టపర్రు సత్యనారాయణ, తోట సుబ్బారావు, వద్దిపర్రు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు రంగ ప్రవేశం

పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయం నుంచి అన్నదాత పోరు కార్యక్రమానికి పార్టీ శ్రేణులతో కలిసి గుడాల శ్రీహరిగోపాలరావు ఆధ్వర్యంలో బయలుదేరడానికి సిద్ధంగా ఉన్న సమయంలో పార్టీ కార్యాలయం వద్దే వేచి ఉన్న పోలీసులు రంగ ప్రవేశం చేశారు. మీరు ర్యాలీగా వెళ్లడానికి ఏవిధమైన అనుమతులు లేవని ఇలా వెళ్లడానికి కుదరదని చెప్పారు. రైతుల తరుపున న్యాయ పోరాటం చేయడం కోసం వెళ్తున్నామని మా స్వప్రయోజనాల కోసం వెళ్లడంలేదని గోపి అన్నారు. మాకు పోలీసు వ్యవస్థ అన్నా గౌరవం ఉందని మీకు గౌరవం ఇస్తాం మా నిరసన పోరు నిర్వహిస్తామని చెప్పారు. మా పార్టీ వల్ల రైతులకు మేలు జరిగితే చాలని మీరు చెప్పినట్లే నేనొక్కడినే వెళతానని గుడాల గోపి తన వాహనంలో నరసాపురం వెళ్లారు. పార్టీ కేడర్‌ను మాత్రం అందరూ కలిసి వెళితే కుదరదని పోలీసులు అక్కడే మొహరించడంతో కాసేపు కార్యాలయంలోనే కూర్చున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరి వాహనాలు తీసుకుని వారు నేరుగా నరసాపురం ఆర్డీఓ కార్యాలయానికి చేరుకుని అన్నదాత పోరు కార్యక్రమంలో పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవడంలో కూటమి విఫలం


శ్రీరంగనాథరాజు ఆధ్వర్యంలో నరసాపురం తరలివెళుతున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

పెనుగొండ: రాష్ట్రంలో రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ అడ్వయిజరీ కమిటీ సభ్యుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు విమర్శించారు. నరసాపురంలో నిర్వహించిన రైతు పోరుకు తూర్పుపాలెంలోని క్యాంపు కార్యాలయం నుంచి వైఎస్సార్ సీపీ శ్రేణులు భారీగా తరలి వెళ్లాయి. సాగు నీరు ఇవ్వడంలోనూ మద్దతు ధర ఇవ్వడంలోనూ, భీమా పరిహారం చెల్లించడంలోనూ, ఎరువులు అందించడంలోనూ పూర్తిగా విఫలమైందన్నారు. సాగు ప్రారంభంలో సాగునీరులేక రైతులు అల్లాడిపోయా రన్నారు. భారీ వర్షాలతో నీట మునిగి చేలకు నష్టపరిహారం అందకపోవడంతో అథనపు పెట్టుబడులు పెటుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇపుడు ఎరువులకోసం రైతులు ఎరువులు మహాప్రభోఅని ప్రభుత్వాన్ని వేడుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వం అన్నివిధాల విఫలం చెందడం వలనే రైతులు ఇబ్బందులు పాలవుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తీరు మార్చుకోవాలని హితవుపలికారు. కార్యక్రమంలో పెనుమంత్ర జడ్పీటీసీ కర్రి గౌరీ సుభాషిణీ, రైతు విభాగం రాష్ట్ర కార్యదరి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, జిల్లా అధ్యక్షుడు చిన్నం రామిరెడ్డి, పార్టీ నాయకులు సుంకర సీతారాం, కొవ్వూరి వేణుమాధవ రెడ్డి, పలివెల శ్రీను, కోట వెంకటేశ్వరరావు, ముత్యాల నాగేశ్వరరావు, మండ నారాయణ రెడ్డి గూడూరి దేవేంద్రుడు, కీర్తి తాతాజీ, చింత పల్లి గుర ప్రసాద్, పెచ్చెట్టి సత్యనారాయణలు పాల్గొని భారీగా కార్యకర్తలతో నరసాపురం తరలి వెళ్లారు.

అక్రమ ఇసుక దందాపై పోరాటం


జిల్లా అధ్యక్షుడు ప్రసాదరాజుకు వినతిపత్రం సమర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పెనుగొండ: ఆచంట నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక మాఫియాపై పోరాటం చేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజుకు ఆచంట నియోజకవర్గ నాయకులు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఆచంట నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక దందాపై వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వివరిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పెనుమంత్ర జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణీ, ఆచంట మండల అధ్యక్షుడు జక్కంశెట్టి చంటి, పార్టీ నాయకులు చింతపల్లి గురుప్రసాద్, సుంకర సీతారామ్, కర్రి వేణుబాబు, కోట వెంకటేశ్వరరావు, మట్టా ఆనందకుమార్, పెచ్చెట్టి సత్యనారాయణ, సూర్యారెడ్డి, కీర్తి తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం


సమావేశంలో మాట్లాడుతున్న అప్పలస్వామి

పాలకొల్లు సెంట్రల్: పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయడానికి కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందని ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ (ఏఐఎస్ఏ) జిల్లా కార్యదర్శి టి.అప్పలస్వామి అన్నారు. మంగళవారం స్థానిక అబ్దుల్ కలాం పార్కు సమీపంలో ఏఐఎస్ఏ కమిటీ సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా అప్పలస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో పది వైద్య కళాశాలలు పీపీపీ పద్ధతిలో ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టేందుకు మంత్రివర్గ విస్తరణలో ఆమోదం తెలపడం అన్యాయమన్నారు. దేశంలో వివిధ రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వంతో పోరాడి వైద్య కళాశాలలు తెచ్చుకుంటున్నాయని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్రంలో రాష్ట్ర కూటమి ప్రభుత్వంలో భాగమైన ఎన్‌డిఏ ప్రభుత్వం ఉన్నా నిధులు తెచ్చుకోలేని పీపీపీ పద్ధతిలో నిర్వహణ అప్పగించడం విడ్డూరంగా ఉందన్నారు. కేవలం బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వ వైద్య విద్యను దూరం చేయడానికేనని అర్థమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో విద్యార్థి సంఘాలు పోరాటానికి సమాయత్తం అవుతాయని హెచ్చరించారు. ఎం.రాజా, పుల్లూరి రాంప్రసాద్, డి.శివ, జి.అఖిల్ పాల్గొన్నారు.

13న జాతీయ లోక్ అదాలత్

పాలకొల్లు సెంట్రల్: స్థానిక కోర్టు ఆవరణలో ఈ నెల 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పూర్తి స్థాయి ఇన్‌చార్జ్ బాధ్యతలు నిర్వహిస్తున్న నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) రొక్కం వరలక్ష్మి అన్నారు. మంగళవారం విలేకరులతో జడ్జి వరలక్ష్మి మాట్లాడుతూ ఈ లోక్ అదాలత్‌లో రాజీయోగ్యమైన అన్ని సివిల్, క్రిమినల్, మనోవర్తి, గృహింస, చెక్కు బౌన్స్, కుటుంబ తగాదా, ఎక్సైజ్, బ్యాంకు కేసులు రాజీ చేసుకోవచ్చన్నారు. అంతేకాకుండా లోక్ అదాలత్‌లో సివిల్ కేసులో రాజీ చేసుకవడం ద్వారా కక్షిదారులు అప్పటి వరకూ కోర్టుకు కట్టిన ఫీజులు వాపసు పొందవచ్చన్నారు. కేసులు రాజీ చేసుకోవడం ద్వారా కక్షిదారులు తమ విలువైన సమయాన్ని, నగదును లబ్ధి పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

యూటీఎఫ్ రణభేరి పోస్టర్ ఆవిష్కరణ

పాలకొల్లు సెంట్రల్: విద్యారంగ సమస్యలు ఆర్థిక పరమైన సమస్యలపై యుటీఎఫ్ రణభేరి నిర్వహించనున్నట్లు యూటీఎఫ రాష్ట్ర కౌన్సిలర్ ఎంవి రాజశేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం పోడూరు మండలంలో యూటీఎఫ్ రణభేరి పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డి.క్షేమమూర్తి, కె.బేబీ విజయలక్ష్మి, కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మేడపాడులో..

యలమంచిలి: రాష్ట్రంలో విద్యారంగ, ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం యూటీఎఫ్ సెప్టెంబర్ 15 నుంచి 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఐదు ప్రాంతాలలో రణభేరి ప్రచార జాతాలను నిర్వహిస్తుందని యూటీఎఫ్ జిల్లా కోశాధికారి పోలిశెట్టి క్రాంతి కుమార్ తెలిపారు. మేడపాడు సెంటర్లో ఉన్న యూటీఎఫ్ స్తూపం వద్ద రణభేరీ ప్రచార జాత వాల్‌పోస్టర్‌ను మంగళవారం మండల యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో గుత్తిందీవి శ్రీనివాసరావు, పంతం రామమూర్తినాయుడు, వెలుగొట్ల జగ్గారావు, వర్ధనపు సందీప్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

భీమవరం: మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని సర్వోదయ మండలి ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా స్థాయిలో పాఠశాల, కళాశాల విద్యార్థులకు గాంధీతత్వం-నేటి భారతం అనే అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నట్లు సర్వోదయమండలి జిల్లా కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు తెలిపారు. చిత్రాలను డ్రాయింగ్ షీట్‌పై వేసి ఈనెల 25లోపుగా ఆన్‌లైన్‌లో పంపించాలన్నారు. సీనియర్, జూనియర్, సబ్‌జూనియర్ విభాగాల్లో విజేతలకు అక్టోబర్ 2న బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు.

భక్తాంజనేయస్వామి ఆలయంలో పూజలు


ప్రత్యేకాలంకరణలో భక్తాంజనేయస్వామి

యలమంచిలి: భాద్రపద శుద్ధ విదియ సందర్భంగా మంగళవారం సందర్భంగా స్థానిక మంచినీటి చెరువు గట్టున ఉన్న శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వాడపల్లి వెంకట రాజగోపాలకృష్ణ బ్రహ్మత్వంలో అంజనేయస్వామికి వట్టి వేరు, బంతి, చామంతి పువ్వులతో పుష్పాభిషేకం, తమలపాకులు, గంగ సింధూరంతో ప్రత్యేకపూజలు నిర్వహించారు. భక్తులు ఆలయానికి వచ్చి స్వామిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.